కథ

కార్తీక మాసం..

శుక్రవారం పొద్దున్నే మేల్కొని.. కుంకుడుకాయ రసంతో తలంటు పోసుకొని, తడిగా ఉన్న జుట్టును తువ్వాలుతో మరీమరీ తుడుచుకుంటూ ఇంటి ముందటి వాకిట్లోకి వచ్చింది వరమ్మ. అప్పుడే ఉదయిస్తున్న సూర్యుణ్ని చూసి.. రెండు చేతులెత్తి దండంబెట్టింది. రౌద్రవర్ణంలో ఉన్న సూర్య భగవానుడు తనను ఆశీర్వదిస్తున్నట్టు భావించి.. కళ్లు మూసుకొని, తలపై దండం బెడుతున్న రెండు చేతులూ అలాగే ఉంచి.. కొద్దిగా తల వంచి తన మనసులో ఉన్న కోరికలను నెరవేర్చమని వేడుకున్నది.

వెంట్రుకలు తడి ఆరిన తర్వాత గతంరోజు కుమ్మరి కొమురయ్య దగ్గర కొనుక్కొచ్చి.. యాపచెట్టు కింద పెట్టిన మట్టికుండల దిక్కు చూసింది. నాలుగు కుండలు.. 5, 10, 15 సీసాల కల్లు పట్టేవి.

''అబ్బబ్బా.. నొప్పే!'' అంటూ వద్దని వారించాడు వీరస్వామి.

అలాంటి పరిస్థితిలో ఉన్న భర్తను గత రెండు సంవత్సరాలనుంచి చూస్తూ.. పసిపిల్లాడికి చేస్తున్నట్టు సేవలు చేస్తున్నది వరమ్మ.

కాలకృత్యాలు తీర్చుకోవడానికి భర్తను మెల్లగా మంచంలోంచి లేపి.. చక్రాల కుర్చీలో కూర్చుండబెట్టి, బాత్రూంలోకి తీసుకుపోయింది. టూత్ పేస్ట్, బ్రష్ చేతికి అందించి..

''నీ పనులు కానియ్! ఈలోపట చాయ, బిస్కెట్లు తీసుకొని వస్త!'' అంటూ, వంటగదిలోకి వెళ్లింది.

వరమ్మ భర్త బత్తిని వీరస్వామి. గీత కార్మికుడు. అరవై కుటుంబాలు ఉన్న ఆ ఊరిలో 'మంచివాడు' అనిపించుకునే వ్యక్తి. ఆ మంచితనంతోనే పోటీ లేకుండా రెండు సార్లు గీత పారిశ్రామిక సహకార సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. 85 మంది సభ్యులున్న ఆ సొసైటీలో

వీరస్వామి తన సొంత ఆలోచన, నిర్ణయంతో సంఘ కార్యవర్గ సభ్యుల సహకారంతో అందుబాటులో ఉన్న అటవీశాఖ నర్సరీని సంప్రదించి.. 200 ఖర్జూరం మొక్కలు తెచ్చి, ఎక్సయిజ్ అధికారులను పిలిపించి.. గీత కార్మికులు, సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ముఖ్య నాయకులు, అందుబాటులో ఉన్న రెవెన్యూ సిబ్బందిని ఆహ్వానించి, ప్రభుత్వ భూముల్లో నాటించాడు.

అధ్యక్షుని హోదాలో వీరస్వామి ప్రతి సంవత్సరం దసరా పండుగకు నెల రోజుల ముందు గీతవనం మండువ దగ్గరున్న ఎల్లమ్మ గుడి ముందు గీత కార్మికుల సమావేశం ఏర్పాటుచేసి, అందరి సమక్షంలో మిద్దెలేసి,

# కొత్త మోకు

కూతురు రాంరెడ్డి ... ✍

90004 15353



వెంట్రుకలను ముడి వేసుకొని, నాలుగు కుండలనూ సిమెంటు గోలెం దగ్గరికి తీసుకుపోయి, కొంచెంసేపు నీటిలో నానబెట్టింది. కాసేపయ్యాక.. బయటికి తీసి, తాటిపీసుతోని కుండల లోపల బాగా కడిగి ఎండలో ఆరబెట్టింది. వంటకోసం దడికి పారిన కాకర తీగకున్న కాయలు తెంపుతుండగా..

''వరం.. ఓ వరలక్ష్మి!'' అన్న భర్త వీరస్వామి పిలుపుతో..

''ఆ.. వత్తున్న వత్తున్న!'' అంటూ, తెంపిన కాకరకాయలను కొంగు ఒడిలో కట్టుకొని ఇంట్లోకి పోయింది వరమ్మ.

అచేతనంగా మంచంలో పడుకొని ఉన్న వీరస్వామి.. భార్య దగ్గరికి రాగానే తనకుతానే లేచే ప్రయత్నం చేశాడు.

''ఆగాగు.. లేవకు!'' అనుకుంట కొంగులో ఉన్న కాకరకాయలను గిన్నెలో వేసి, భర్త మంచం దగ్గరికి పోయింది. తన కుడిచేతితో భర్త కుడిచేయి జబ్బను పట్టుకొని, ఎడమ చేయిని అతని వీపుపై ఆనించి.. మెల్లిగా లేపి, కూర్చుండబెట్టే ప్రయత్నం చేసింది.

ప్రతినెలా ఎల్లమ్మ గుడి నిర్వహణ, సంఘ నిర్వహణ కోసం సభ్యుల దగ్గర కొంతమొత్తం వసూలు చేసి, రూపాయిరూపాయి లెక్కలు రాసి.. వనంలో ఉన్న ఎల్లమ్మ తల్లి గుడిలో సభ్యులను కూర్చుండబెట్టి లెక్కలు చూపేవాడు.

ఆ ఊరిలో గీతకు పనికివచ్చే పోద్దాళ్లు, పరుపుతాళ్లు, పండుతాళ్లు, కర్రలు అన్నీ కలిపి 700లకు పైగా ఉన్నాయి. అవేకాకుండా.. ఒక పెద్ద చెరువు, రెండు కుంటల కట్టలకు రక్షణగా ఉండే ఈతచెట్లు.. పెద్దవి, చిన్నవి కలిపి లెక్కకుమించి ఉన్నాయి. హరిత హారంలో భాగంగా అటు పచ్చదనం, ఇటు చెరువులు, కుంటల కట్టలను రక్షించే చెట్లుగా.. ముఖ్యంగా కల్లు పారించి గౌడ కుటుంబాలను ఆదుకునే తల్లిగా ఈతచెట్లను ఎక్సయిజ్ శాఖ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ప్రతి గ్రామంలో వేలాదిగా నాటించింది.

**'నమస్తే తెలంగాణ, ముల్కనూరు ప్రజాగ్రంథాలయం' సంయుక్తంగా నిర్వహించిన 'కథల పోటీ-2022'లో రూ.3 వేల బహుమతి పొందిన కథ.**